# యశోద దవాఖానలో అరుదైన ఆపరేషన్

## ఫిట్స్‌రోగికి బ్రెయిన్ ట్యూమర్ తొలగింపు

జనగామ, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ) : సికింద్రాబాద్ యశోద దవాఖానలో జనగామకు చెందిన బండా మహేశ్ (35) మెదడులో ప్రమాదకరమైన ట్యూమర్‌ను సీనియర్ న్యూరో సర్జన్ కేఎస్ కిరణ్, న్యూరో ఎనస్థీషియా వైద్యుడు విశ్వనాథ్ వైద్య బృందం అరుదైన ఆపరేషన్ చేసి విజయవంతంగా తొలగించారు. ఈ మేరకు గురువారం జనగామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్‌తో పూర్తిగా కోలుకున్న జనగామ పట్టణానికి చెందిన మహేశ్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. కొద్ది రోజుల కితం ఫిట్స్‌తో తీవ్ర అస్వస్తతకు గురైన రోగిని బంధువులు చికిత్స కోసం వరంగల్ తరలించగా, అక్కడి వైద్యులు మెదడులో ట్యూమర్‌ను గుర్తించి వెంటనే హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. స్కానింగ్‌లో మెదడులో ట్యూమర్ పెద్దదిగా ఉండి మొత్తం మెదడు కాండం చివరి వరకు వ్యాపించి ఉన్నట్లు యశోద వైద్యులు గుర్తించారు. సరికొత్త న్యూరో నావిగేషన్, న్యూరో మానిటరింగ్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కిష్టమైన ట్యూమర్ వైద్య బృందం తొలగించింది. నావిగేషన్ అనేది మెదడుకు జీపీఎస్‌తో పోల్చబడుతుందని, ఖచ్చితంగా నావిగేట్ చేస్తూ ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సాయంతో క్లిష్టమైన నాడీ నిర్మాణాల వ్యవస్థ దెబ్బతినకుండా ట్యూమర్‌ను పూర్తిగా తొలగించామని కిరణ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యశోద దవాఖాన సీనియర్ మేనేజర్ వెంకటాద్రి, ప్రతినిధి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంజేపీ విద్యార్థులు

బచ్చన్నపేట, అక్టోబర్ 5: హనుమకొండ జిల్లా కమాలాపూర్‌లో నిర్వహించిన అండర్–14వాలీబాల్ విభాగం క్రీడాపోటీల్లో జనగామ జిల్లా బచ్చన్నపేట మహాత్మా జ్యోతి బాపూలే విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని, ఈపోటీల్లో కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా కెప్టెన్‌గా ఎంపిక కావడం, అలాగే రోహిత్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి ఎంపిక య్యారని ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి ఎంపికైన విద్యార్థులను ఎంజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి మనోహర్ రెడ్డి, డీసీవో అనిత, ప్రిన్సిపాల్ రాజేశ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned **MOHAMMAD SHAMSHAD** (New Name), previously called **SHAMSHAD BANU** (Old Name), R/o. H.No. 16-11-449/4/A, Chintal, Near Rajadhani Functional Hall, Warangal City & Dist. -506002, T.S, India, and solemnly declar.
NTW-13447

CHANGE OF NAME
★I. the undersigned **VENISHETTY MANJULA** (New Name), previously called **R MANJULA DEVI** (Old Name), R/o. H.No.4-5-30, Kumarpally Market, Hanamkonda, Hanmakonda Dist.- 506001, T.S, India, and solemnly declare.
NTW-13446

WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

SHUTTERS FOR RENT

★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం

- యువత కోసం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు
- గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు
- ఎంపీపీ జయశ్రీ



కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ జయశ్రీ ఉపేందర్‌రెడ్డి

లింగాలఘనపురం, అక్టోబర్ 5: సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం నుంచి మంజూరైన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను గురువారం పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కేసీఆర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారన్నారు. మండలంలో 21 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను పూర్తి చేశామన్నారు. ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి ఒక వాలీబాల్‌కిట్, క్రికెట్ కిట్టు, వ్యాయామం కోసం డంబుల్స్ కిట్టు, ఒక్కొక్క ప్రాగణానికి 75 టీషర్టులున్న బాక్స్‌లను అందించామన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని మండలంలో బండ్లగూడెంకు 360, చీటూరుకు 720, గుమ్మడవెల్లికి 720, జీడికల్‌కు 720, కళ్లెంకు 840, కొత్తపెల్లికి 600, కుందారానికి 1080, లింగాలఘనపురానికి 1080, మాణిక్యపురానికి 600, నాగారానికి 480, నవాబుపేటకు 840, నేలపోగులకు 720, నెల్లుట్లకు 1680, పటేలుగూడెంకు 600, సిరిపురానికి 600, వనపర్తికి 840, వడిచర్లకు 720 మొత్తం 13560 బతుకమ్మ చీరెలు వచ్చాయని ఎంపీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్‌నాయక్, వడిచర్ల ఎంపీటీసీ మంగవ్వ యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ


చిల్పూరు : మల్కాపూర్‌లో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి

బచ్చన్నపేట, అక్టోబర్ 5 : మండలంలోని పలు గ్రామాల్లో ఆడపడుచులకు బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొటవటూర్‌లో సర్పంచ్ గంగం సతీశ్ రెడ్డి, మండల కేంద్రంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, తహసీల్దార్ విశాలాక్షి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు అందించే కానుక అయిన బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అల్వాల రాధాఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు నరేందర్, యూత్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రూప చైతన్య పాల్గొన్నారు.

**ఆడబిడ్డలందరికీ బతుకమ్మ కానుక..**

పాలకుర్తి, అక్టోబర్ 5 : పేదింటి ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలను కానుకగా ఇస్తున్నారని పాలకుర్తి సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు అన్నారు. గురువారం పాలకుర్తితో పాటు మండల వ్యాప్తంగా బతుకమ్మ చీరెలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు కలిసి పంపిణీ చేశారు. ఆనంతరం పాలకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో చీరెల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ యాకాంతరావు పాల్గొని మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా మహిళలకు బతుకమ్మ చీరెలను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగను ప్రతి మహిళ సంతోషంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ అని ఈ పండుగకు ప్రభుత్వం నుంచి కానుక ఇవ్వాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పుస్కూరి పార్వతి, ఇమ్మడి ప్రకాశ్, భాస్కర్‌రెడ్డి, కొమురయ్య, ఎంపీటీసీలు కమ్మగాని పుష్పలీల, ఎడవెల్లి పురుషోత్తం, పుస్కూరి కళింగరావు, మాటూరి యాకయ్య, మండల కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్‌ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్ గౌడ్, ఆంజనేయులు, సోమేశ్వర్, పాల్గొన్నారు.

**చిల్పూర్‌లో..**

చిల్పూరు, అక్టోబర్ 5 : మండలంలోని మల్కాపూర్‌లో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ వంశీ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. బీఆర్ఎస్ గ్రా మ అధ్యక్షుడు మాధవరెడ్డి, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, సతీశ్, రాజేందర్, రజిత, రేణుక, స్వప్న, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, రోజా, వీవోఏలు కే మాధవి, కరుణ, రేణుక, రేషన్ డీలర్లు కవిత, సుగుణ పాల్గొన్నారు.

**జనగామ రూరల్‌లో..**

జనగామ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరెలను గురు వారం పలువురు ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కళింగరాజు ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. పేద ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాండ్ర స్వరూపా, ఉప సర్పంచ్ సంపత్, పంచాయతీ కార్యదర్శి ఇఫ్తీకారుద్దీన్, నాయకులు చాట్ల డానియల్, ఉప్పలయ్య, తొట్టె నర్సింగ్, మహిళా సంఘం, రేషన్ డీలర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


బచ్చన్నపేటలో..


జనగామ రూరల్ : శామీర్‌పేటలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

VAAGDEVI
INSTITUTE OF MANAGEMENT SCIENCES
Approved by AICTE, New Delhi and Affiliated to KU, Warangal
Khammam Road, Bollikunta, Khila Warangal (Mandal),Warangal-506 005, Telangana State
ADMISSION NOTIFICATION FOR MBA B-CATEGORY SEATS
Candidates seeking admission in to **MBA** course under B-Category seats for the **academic year 2023-24** should apply in the prescribed application form available in the college website or college office on all working days. Last date for submission of application is **05:00pm on 09.10.2023**. Admissions will be made as per the guidelines issued by the Secretary, TSCHE.
Date:06.10.2023 Sd/- Director
CET Code: VGIM 8886536969, 8297376969